# మహా పత్రిక

7-3-2026

వరంగల్










## ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎంలు భద్ర పరిచిన స్ట్రాంగ్ రూము గోదాం లను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల లో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు.

02

# మహిళా కాంగ్రెస్ చీఫ్‌గా ఎర్రబెల్లి స్వర్ణ

### వరంగల్ కు మరో కీలక పదవి.. కాంగ్రెస్ కు విశేష సేవలందించిన స్వర్ణ



తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణను కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎర్రబెల్లి స్వర్ణ ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేతగా అనేక పదవులను నిర్వహించారు. గతంలో ఆమె 2005 నుంచి 2010 వరకు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పని చేశారు. పీసీసీలో సుదీర్ఘకాలం అనేక పదవుల్లో ఎర్రబెల్లి స్వర్ణ కొనసాగారు. నన్నపనేని రాజకుమారి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉన్నప్పుడు ఎర్రబెల్లి స్వర్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2014లో ఎర్రబెల్లి స్వర్ణ వరంగల్ వెస్ట్ నుంచి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. భారత్ జోడో యాత్ర, 2022లో సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాదయాత్ర, 2022 మరియు 2023లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు.

వరంగల్, మహా

06



# జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

- అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందాలి
- 99 రోజుల కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలి
- జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, ఎంపీ, కలెక్టర్లు

02

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై మహబూబాబాద్ ఐడీఓసి కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు.

మహా, వరంగల్ బ్యూరో

## ఘోర రోడ్డు ప్రమాదం

### ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి



హన్మకొండ జిల్లా హసన్ పర్తి లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెద్ద చెరువు సమీపంలో ఎస్సార్ ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీ కొట్టడంతో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు.

04

## రాష్ట్రాన్ని దోపిడి చేసిన పొంగులేటి రాజీనామా చేయాలి



చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ ఎస్టీలను మోసం చేసి, ఈ రోజు ఏ ముఖం పెట్టుకొని శిల్ప కళా వేదికలో రేవంత్ రెడ్డి ఎస్సీ ఉద్యోగుల చేత సన్మానం చేయించు కుంటున్నారని డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.

02

## ఈఆర్సి ఛైర్మన్ జస్టిస్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్



తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్, డాక్టర్ దేవరాజు నాగార్జున్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

04



## చిన్నవంగరలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**తొర్రూర్ మహా:** పెద్దవంగర మండలం చిన్న వంగర ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొడిశాల దేవదాసు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు, వారు ఒక రోజు ఉపాధ్యాయులుగా అధికారులుగా బాధ్యతలను నిర్వహించడం సంతోషకరమని అన్నారు విద్యార్థులు డీఈవోగా కొండా శుషాంత్,కోడిదల వెంకటేష్,ఎం ఈ ఓ గరిగింటి భవ్యశ్రీ,క్యాంప్లెక్స్ హెచ్ ఎం కొమ్ము శ్రీ చరణ్ లు ఉపాధ్యాయులు సంతోషిని, సాయిరిపిక, రమ్యశ్రీ, సహస్ర,సందీప్, మాదవ్, శాత్విక్ మొదలైన వారు ఒకరోజు బాధ్యతలు నిర్వహించారు. పాఠశాల పర్మినెంట్ ఉపాధ్యాయులు రాజు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, యాకుబ్ రెడ్డి, ప్రకాష్ లు పాల్గొన్నారు

## తొర్రూర్ పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### తొర్రూరు మున్సిపల్ చైర్మన్ శ్రావణ్ కుమార్

**తొర్రూరు, మహా:** తొర్రూరు పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తోరూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మునిసిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్యాం సుందర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బందులచే ప్రతిజ్ఞ చేయించి, 10వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడానికి శ్రీకారం చుట్టిందని, దీనిలో భాగంగా మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరు సమన్వయంతో పట్టణ అభివృద్ధికి పాటుపడాలన్నారు. అన్ని వార్డులలో పనులు జరిగే విధంగా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువకులను భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సోమ రజని రాజశేఖర్, కౌన్సిలర్లు తూర్పాటి రవి, మాడుగుల భవానిలత, అల్లం శ్యామల, కిన్నెర కవిత, ముద్దసాని సురేష్, ధరావత్ పద్మ,చకిలేల అలివేణి, జాటోత్ భద్రు నాయక్, మున్సిపల్ సిబ్బంది,మెప్మా, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.




## చేవెళ్ల సాక్షిగా మోసం చేసి... ఎస్సీ ఉద్యోగులతో సన్మానాలా?

- కాంగ్రెస్ పాలనలో ప్రగతి కుంటుబడింది
- డైవర్షన్ డ్రీమాలో భాగమే 99 రోజుల ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాం
- డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**హన్మకొండ మహా:** చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ ఎస్టీ లను మోసం చేసి, ఈ రోజు ఏ ముఖం పెట్టుకొనీ శిల్ప కళా వేదికలో రేవంత్ రెడ్డి ఎస్సీ ఉద్యోగుల చేత సన్మానం చేయించు కుంటున్నారని డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి ఎస్సీలకు ఏం చేశారో శిల్ప కళా వేదికగా ఎస్సీ ఉద్యోగులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 12 లక్షల ఆర్థిక సాయం,18 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల హామీలు ఏమయ్యాయో వివరణ ఇవ్వాలన్నారు. హనుమకొండ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పేరుతో ప్రజల అటెన్షన్ డైవర్షన్ చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ప్రగతే లేనప్పుడు, ప్రగతి ప్రణాళిక ఎందుకంటూ ఎద్దేవా చేశారు. రాంజీ నగర్ గ్యాంగ్ అటెన్షన్ డైవర్ట్ చేసి బంగారం ఎత్తుకోపోయినట్టు ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజల దృష్టి మరల్చే కార్యక్రమమే ప్రగతి ప్రణాళిక కార్యక్రమమని స్పష్టం చేశారు. విద్యుత్ కుంభకోణం జరిగిందని జస్టిస్ నరసింహారెడ్డి కమీషన్ వేసి కాలయాపన చేసింది. మొబిలిటీ వ్యాలీ పేరుతో రాష్ట్ర స్థాయిని పెంచాలని చూస్తే, కేటిఆర్ పై ఫార్ములా ఈ రేస్ కేసు పెట్టారు. నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని నిలదీసినందుకు హరీష్ రావు పైన కేసులు పెట్టారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తుంది కొత్తగా 99 రోజుల ప్రణాళికలో ఏముంది? అధికారులందరూ పాలకుల చుట్టూ తిరిగేలా ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమం రూపొందించారన్నారు. కేసిఆర్ పదేళ్ల పాలనలో అనేక విప్లవాత్మక పథకాలు పెట్టి ప్రగతి సాధించారన్నారు. కళ్యాణలక్ష్మి, రైతు బంధు, మన ఊరు మన బడి, మిషన్ భగీరథ, దళిత బంధు, ఇలా ఎన్నో పథకాలు పెట్టారు. మానుకోటలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి వచ్చారు. కన్ స్ట్రక్షన్స్ పేరుతో గుట్టలు నాశనం చేసి కంకర సప్లయ్ చేస్తూ, రాష్ట్ర వనరులను దోచుకుంటూ ప్రగతి గురించి మాట్లాడుతారా? రాష్ట్రంలో ఇతర క్రషర్లకు వివిధ రకాలైన అనుమతులు లేవని అధికారులు నోటీసులు ఇస్తున్నారు, కానీ పొంగులేటి కి చెందిన క్రషర్ కంపెనీలకు ఎందుకు ఇవ్వడంలేదు? రాఘవ కన్ స్ట్రక్షన్స్ పేరు రాసి ఉన్న కంటైనర్లకు... బిఆర్ఎస్ నాయకులు వస్తున్నారని రాత్రికి రాత్రే కలర్ వేసి తూడ్చే ప్రయత్నం చేశారు. వెలుగుమట్లలో 2 వేల పేద కుటుంబాల ఇళ్లను కూల్చి రోడ్డు పై పడేశారు. 4 వేల మంది పోలీసుల సహాయంతో వెలుగుమట్లను గాజా గా మార్చారు. 300 కోట్ల విలువైన భూమిని కబ్జా చేస్తే,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకును గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేస్తే సిఐ ను ట్రాన్స్ఫర్ చేశారని గుర్తు చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమ్మక్క సారక్క జాతర పనుల కాంట్రాక్టులు తీసుకొని నాసిరకం పనులు చేసి దోచుకున్నారని విమర్శించారు. భూ భారతి పేరుతో మీ సేవ కేంద్రంగా వందల కోట్ల దోపిడి జరిగిందని జనగామలో బయటపడిందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ కుడా చైర్మెన్ యాదవ రెడ్డి, కార్పొరేటర్లు ఇమ్మడి రాజు, జన్ను జకర్య, గబ్బెట శ్రీను, మంద శ్యాం, జంపన్న, చక్రి, సదాంత్, పూర్ణచందర్, ప్రశాంత్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

**హన్మకొండ మహా:** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎంలు భద్ర పరిచిన స్ట్రాంగ్ రూము గోదాం లను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల లో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ గోదాం లలో జిల్లాకు సంబంధించి ఎన్ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు(ఈవీఎంలు), వివి ప్యాట్లను భద్రపరిచారని కలెక్టర్ ఎన్నికల విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సీసీ కెమెరాలు నిఘా, పోలీసు భద్రత ను పరిశీలించారు. స్ట్రాంగ్ రూం ల వద్ద భద్రతా పర్యవేక్షణకు సంబంధించిన రికార్డును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ గోదాం ల వద్ద భద్రతను, సీసీ కెమెరాలు నిఘాను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాసరావు, కుసుమ శ్యాంసుందర్, నాగవెల్లి రజిని కాంత్,



సయ్యద్ ఫైజుల్లా, ఎండి. నేహాల్, తదితరులు ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలి







**మహా వరంగల్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై మహబూబాబాద్ ఐడీఓసి కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, శాసన సభ్యులు మురళి నాయక్, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, మునిసిపల్ చైర్పర్సన్ స, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ''ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యా మరియు వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణలో ఉమ్మడి వరంగల్ జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రజలతో మమేకమై వారితో కలిసి పనిచేసినప్పుడే సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం ఉందని సీఎం భావించి ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని, దీన్ని అమలుచ్చేసే భాద్యత అధికారులదే అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కొరతను తీర్చాలని, అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో కూడా వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి కొరత ఉండకుండా చూడాలని సూచించారు. ఉపయోగంలో లేని వైద్య పరికరాలను తొలగించి, అవసరమైన పరికరాలకు తగిన సిబ్బందిని నియమించి వాటిని సమర్థంగా వినియోగంలోకి తేవాలని పేర్కొన్నారు. పాఠశాలల వాహనాలు ఫిట్‌నెస్ లేకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. జిపిఆర్ఎస్ ద్వారా పాఠశాల వాహనాలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. స్లమ్ ఏరియాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి, ఎక్కడైనా నిధులు మంజూరు సమస్య ఉంటే నివేదికలు పంపాలని తెలిపారు. ప్రతి హాస్టల్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించి తనిఖీలు చేయాలని, విద్యార్థులతో కలిసి భోజనాలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని తెలిపారు. మార్చి నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, గ్రౌండ్ కాని ఇండ్లు లబ్ధిదారుల నుండి అంగీకారాన్ని తీసుకుని రద్దు చేయాలని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో పాత ఇల్లు ఉన్న ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చెస్తే ఆటంకాలు కలిగించొద్దని అటవీ అధికారులను ఆదేశించారు. అటవీ, రెవెన్యూ భూ సమస్య పరిష్కారానికి సంయుక్తంగా సర్వే నిర్వహించి హద్దులు వేయాలని తెలిపారు. ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలో సమస్య బాగా ఉందని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో ఉన్న పాత రహదారుల అభివృద్ధికి ఆటంకాలను కలిగించొద్దని స్పష్టం చేశారు. భూ భారతిలో ఇచ్చిన పట్టాలు, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. భూ భారతిలో అక్రమాలు జరిగితే సహించేది లేదని తెలిపారు. కలెక్టర్ల, ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ పెట్టొద్దని, రోడ్లు, కెనాల్, ఇతర అభివృద్ధి పనులకు భూ సేకరణ పూర్తి చేయాలని తెలిపారు. వినియోగంలో లేని పాత భవనాలను తొలగించాలని, ముఖ్యంగా శిథిలావస్థలో ఉన్న పాఠశాలలు తొలగించి నూతన భవనాలు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. వినియోగంలో ఉన్న భవనాలకు రంగులు వేయాలని తెలిపారు. అర్హులైన మహిళలను మహిళ సంఘాలలో సభ్యులుగా చేర్చాలని తెలిపారు. మహిళల పథకాలకు సంబంధించి అన్ని పథకాలు ఈ 99 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో ఒక్కో ఎకో పార్కులు ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుని ప్రతిపాదనలు ఇవ్వాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఇచ్చిన సూచనలు, సలహాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందని తెలిపారు. మంచి ఉద్దేశంతో అమలు చేస్తున్న కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీలకు, సర్పంచులకు గతంలో ఎప్పుడూ లేని విధంగా అందనున్నాయని పేర్కొన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా సర్పంచులు, కార్యదర్శులు గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక సెక్టార్ అధికారులను నియమించాలని కలెక్టర్లకు ఆదేశించారు. అలాగే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ఏవైనా చిన్న మార్పులు అవసరమైతే ప్రభుత్వం సూచనలు అందిస్తుందని తెలిపారు. జిల్లాల నుంచి అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు అందితే వాటికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆలోచనలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు సమర్థంగా తీసుకెళ్లాలని అధికారులకు సూచిస్తూ, కలెక్టర్లు మరియు అధికారులు తమకు ఉన్న అవకాశాలను వినియోగించి ప్రజలకు మంచి చేయాలనే తపనతో సేవ చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు సంబంధించిన ప్రతి చిన్న సమస్య కూడా ప్రభుత్వ దృష్టికి చేరేలా అధికారులు కృషి చేయాలని, జిల్లాకు అవసరమైన అంశాలపై సమగ్ర నివేదికను ముఖ్యమంత్రికి సమర్పించే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభిస్తుందని తెలిపారు.

ప్రజలు ప్రభుత్వానికి మధ్య అధికారులు వారధులుగా ఉంటారని, అధికారుల పనితీరుతోనే ప్రభుత్వానికి మంచి గుర్తింపు వస్తుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పట్టుదలతో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి వరంగల్ జిల్లాను ముందువరుసలో నిలిపేలా అధికారులు కృషి చేయాలని కోరారు. అలాగే ప్రజల సమస్యల పరిష్కారంలో ఏ అంశాన్నీ నిర్లక్ష్యం చేయకుండా, రెవెన్యూ శాఖతో కలిసి పోలీస్ శాఖ సమన్వయంతో భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి కోరారు. ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార స్థితిని దరఖాస్తుదారులు తెలుసుకునేలా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి సమాచారం వారి సెల్‌ఫోన్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికల వసతి గృహాల్లో ఇన్సినిరేటర్లు ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో ఆరోగ్య సదస్సులు నిర్వహించి వైద్య పరీక్షలు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. అలాగే గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఛైర్మన్‌లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. జిల్లాలో 99 రోజులు పాటు జరుగనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల రోజు వారి షెడ్యూల్ ను క్షేత్రస్థాయిలో వివరించారు. వరంగల్ జిల్లాలో శానిటేషన్, పెండింగ్‌లో ఉన్న ఫైల్ క్లియరెన్స్ పై దృష్టి సారించామని ఈ ఆఫీస్ ద్వారా ఫైళ్ళ ను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయ ఆవరణలను క్లీన్ చేయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 10 సంక్షేమ, అభివృద్ధి శాఖల పనుల్లో ఉన్న పెండింగ్ అంశాల పరిష్కారానికి 10 మంది నోడల్ అధికారులను నియమించి, వారికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు.

# పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## తొర్రూరు మున్సిపల్ చైర్మన్ శ్రావణ్ కుమార్



**తొర్రూరు, మహా:** తొర్రూరు పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తోరూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మునిసిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బందులచే ప్రతిజ్ఞ చేయించి, 10వ వార్డులో పారిశుధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడానికి శ్రీకారం చుట్టిందని, దీనిలో భాగంగా మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరు సమన్వయంతో పట్టణ అభివృద్ధికి పాటుపడాలన్నారు. అన్ని వార్డులలో పనులు జరిగే విధంగా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువకులను భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సోమ రజని రాజశేఖర్, కౌన్సిలర్లు తూర్పాటి రవి, మాడుగుల భవానిలత, అల్లం శ్యామల, కిన్నెర కవిత, ముద్దసాని సురేష్, ధరావత్ పద్మ,చకిలేల అలివేణి, జాటోత్ భద్రు నాయక్, మున్సిపల్ సిబ్బంది,మెప్మా, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.



# ఈఆర్సి చైర్మన్ జస్టిస్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్

**హన్మకొండ మహా:** తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్, డాక్టర్ దేవరాజు నాగార్జున్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. విద్యుత్ సంబంధిత అంశాలపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో చేపట్టిన బహిరంగ విచారణ నిమిత్తం హనుమకొండ లోని హరిత కాకతీయ కు చేరుకున్న జస్టిస్ నాగార్జున్ ను కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, టీజీఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలను అందజేశారు.



# అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రాసన కార్యక్రమం

## అంగన్వాడీ టీచర్ పొద్దుటూరి పద్మ




**తొర్రూరు మహా:** తొర్రూరు పట్టణం దంతాలపల్లి మండలం వేములపల్లి అంగన్వాడి సెంటర్1 లో అంగన్వాడి పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం,అంగన్వాడి టీచర్ పొద్దుటూరి పద్మ ఆధ్వర్యంలోఘనంగా జరుగగా ఉప సర్పంచ్ కుర్యావుల ప్రసన్న కుమార్ కార్యక్రమములో పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని మొదటి దశ నుండి పిల్లలకు పప్పు ధాన్యాలతో ఆహారాన్ని తయారు చేసి ఆహారంగా అందిస్తే పోషకాలు లభిస్తాయనిఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు భావాని, రజిత తల్లిదండ్రులు, నాగశ్రీ,మనీష పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

## ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి

**హన్మకొండ మహా:** హన్మకొండ జిల్లా హసన్ పర్తి లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెద్ద చెరువు సమీపం లో ఎస్సార్ ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీ కొట్టడంతో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. వీరు వరంగల్ ఎల్లమ్మ బజార్ కి చెందిన ఆకుతోట సుప్రతిక, మంగపేట లోని రాజుపేట కు చెందిన జునేద్ గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను యం జి యం మార్చురీకి తరలించారు. మృతుల తల్లిదండ్రులు, బంధువులు మార్చురీకి చేరుకుని గుండెలవిసేలా రోదించారు. అక్కడున్న వారు సైతం కంటతడి పెట్టారు.







# సైబర్ నేరాలపై అవగాహన

**హన్మకొండ మహా:** వరంగల్ సిపి సన్ ప్రీత్ ఉత్తర్వుల మేర సిసిపిఎస్ ఎసిపి కలకోట గిరి కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై బి. శివకుమార్ హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస్, శివకుమార్ కానిస్టేబుల్ సంయుక్తంగా ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలను సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం కొరకు సెల్ఫోన్లో సోషల్ మీడియా ద్వారా హోం జాబ్ పేరు మీద ఫేక్ అకౌంట్, ఫేక్ వాట్సాప్ ద్వారా జరుగుచున్న నేరాలను నిరోధించడంపై చెన్నై షాపింగ్ మాల్ లో సుమారుగా 75 మంది మహిళలకు సైబర్ నేరాలు మరియు ఫ్రాడ్ ఆర్థిక నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది.

# అంగన్వాడి పిల్లలకు ఘనంగా అన్నప్రాసన



**తొర్రూర్ మహా:** దంతాలపల్లి మండలం వేములపల్లి అంగన్వాడి సెంటర్1 లో అంగన్వాడి పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం,అంగన్వాడి టీచర్ పొద్దుటూరి పద్మ ఆధ్వర్యంలోఘనంగా జరుగగా ఉప సర్పంచ్ కుర్యావుల ప్రసన్న కుమార్ కార్యక్రమములో పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని మొదటి దశ నుండి పిల్లలకు పప్పు ధాన్యాలతో ఆహారాన్ని తయారు చేసి ఆహారంగా అందిస్తే పోషకాలు లభిస్తాయనిఆయన అన్నారు, అధిక పోషకాలు ఉన్నటువంటి ఆహారాన్ని అందించడం వల్ల పిల్లలు మానసిక శారీరక దృఢత్వాన్ని కలిగి ఉంటారని తల్లు రెండు రోజులు కూడా ఆహార నియమాల పద్ధతులన్నిటిని కూడా పాటించి పిల్లల అభివృద్ధికి తోడ్పడాలని అయన సూచించారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు భావాని, రజిత తల్లిదండ్రులు, నాగశ్రీ,మనీష పలువురు పాల్గొన్నారు

# ముందస్తు బుకింగ్ పేరుతో బురిడీ

**హన్మకొండ మహా:** బాలాజీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అనే ఆఫీసు మాదాపూర్ లో జూబ్లీ ఎంక్లేవ్ ఏరియాలో కలదు. దీనిని నిందితుడు సోలిపేట ప్రభాకర్ రెడ్డి 2018లో 68% వాటాతో కొనుగోలు చేయడం జరిగినది. ఇతనితో పాటు 32% వాటాతో కోడూరు లక్ష్మీ ఆమె ఇతనితో పాటు పార్ట్నర్షిప్ కలదు. గుండ్ల పోచంపల్లి ఏరియాలో ఎస్ వి బి వైభవ్ ప్రాజెక్టు పేరుతో సెవెన్ ఫ్లోర్స్ లో మొత్తం 164 అపార్ కడుతున్నామని, దానికి ముందుగా బుక్ చేసుకుంటే తక్కువ ధరకు ఇస్తామని మోసపు మాటలు చెప్పి బాధితులు దగ్గర నుండి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడుతున్నారు. ఇదే క్రమంలో హనుమకొండ ఏనుగుల గడ్డకు చెందిన బాధితురాలు బందెల్లి స్వర్ణ దగ్గర ముందస్తు బుకింగ్ పేరుతో తక్కువ ధరకు ఇస్తామని మాయమాటలు చెప్పి నమ్మబలికి రెండు అపార్ తీసుకొనుటకు బుకింగ్ చేసుకుని ఆమె వద్ద నుండి సుమారు 81 లక్షలు రూపాయలు డబ్బులు తీసుకొని ఇప్పటివరకు ఎటువంటి వర్క్ మొదలు పెట్టకుండా మోసం చేసినారు. దీంతో బాలాజీ ఇన్ఫ్రాస్టక్చర్ పార్ట్నర్ సొలిపేట ప్రభాకర్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగినదని ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ తెలిపారు.






# ఘనంగా జర్నలిస్టు శ్రీనాథ్ జన్మదిన వేడుకలు

**హన్మకొండ మహా:** గ్రేటర్ వరంగల్ మహా పత్రిక ప్రతినిధి (సీనియర్) జర్నలిస్టు ఈ. శ్రీనాథ్ జన్మదినం సందర్భంగా ఆయనను హన్మకొండ పాత్రికేయులు సందేల రాజు, కోడెపాక శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రిపోర్టర్ సందెల రాజు మాట్లాడుతూ శ్రీనాథ్ జర్నలిజం రంగంలో చూపుతున్న నిబద్ధత, నిజాయితీ, సమాజానికి అందిస్తున్న సేవలు అభినందనీయం అని ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ ఆయన ఆయురారోగ్యాలతో, ఉండాలని మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నామని తెలిపారు.



మహా పత్రిక
ANN తెలుగు

# మహిళా కాంగ్రెస్ చీఫ్‌గా ఎర్రబెల్లి స్వర్ణ

## వరంగల్‌కు మరో కీలక పదవి.. కాంగ్రెస్‌కు విశేష సేవలందించిన స్వర్ణ

**వరంగల్, మహా:** తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణను కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎర్రబెల్లి స్వర్ణ ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేతగా అనేక పదవులను నిర్వహించారు. గతంలో ఆమె 2005 నుంచి 2010 వరకు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పని చేశారు. పీసీసీలో సుదీర్ఘకాలం అనేక పదవుల్లో ఎర్రబెల్లి స్వర్ణ కొనసాగారు. నన్నపనేని రాజకుమారి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉన్నప్పుడు ఎర్రబెల్లి స్వర్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2014లో ఎర్రబెల్లి స్వర్ణ వరంగల్ వెస్ట్ నుంచి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. భారత్ జోడో యాత్ర, 2022లో సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాదయాత్ర, 2022 మరియు 2023లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు. 2025లో టీపీసీసీ కార్యదర్శిగా, 2023 నుంచి 2025 వరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆమె బాధ్యతలు నిర్వహించారు. ఎర్రబెల్లి స్వర్ణ నియామకంతో ఓరుగల్లుకు మరో కీలక పదవి లభించినట్లయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ పదవి దక్కగా, ఇపుడు స్వర్ణకు మహిళా కాంగ్రెస్ చీఫ్ పదవి దక్కడంతో వరంగల్ కు కాంగ్రెస్ ప్రాధాన్యమిచ్చినట్లయింది.



